రంగనాథస్వామి పేరునే కొనసాగించాలి

మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల పట్టణ పరిధిలోని కూరగాయల మార్కెట్‌కు రంగనాథస్వామి పేరునే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట హిందూ ఐక్య వేదిక నాయకులు ధర్నా నిర్వహించారు. కూరగాయల మార్కెట్‌కు ఇటీవల కాలంలో ఆధునిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేశారు. అనంతరం వైఎస్సార్ కూరగాలయ మార్కెట్ గా నామకరణ చేశారు. వైఎస్సార్ నామకరణ చేయడం వల్ల హిందువుల మనోభావాలు దెబ్బతింటున్నాయంటూ హిందూ ఐక్య వేదిక ఆరోపించింది. ఆ మేరకు మున్సిపల్ అధికారులకు పలుమార్లు విన్నవించారు. ఫలితం లేకపోవడంతో హిందూ ఐక్య వేదిక నాయకులు ధర్నాకు దిగారు. ప్రభుత్వం తీసుకున్న చర్యలను వారు ఖండించారు. జై శ్రీరామ్, కూరగాయల మార్కెట్‌కు రంగనాథస్వామి పేరునే కొనసాగించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ లోపు పోలీసులు రంగప్రవేశం చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉందంటూ ధర్నాలు, ర్యాలీలు నిషేధమంటూ వారికి వివరించారు. ఆ తర్వాత మున్సిపల్ చాంబర్‌లో వారు కమిషనరు నరసింహారెడ్డితో సమావేశమయ్యారు. కూరగాయల మార్కెట్‌కు వైఎస్సార్ పేరును నామకరణం చేయడం ఎదురయ్యే ఇబ్బందులు, హిందువల మనోభావాల తదితర విషయాలను వారు కమిషనరుకు విశదీకరించారు. పేరు మార్పు తన నిర్ణయం తమ పరిధిలో లేదని కమిషనరు వారికి వెల్లడించారు. ఆధారాలు ఇస్తే తాను కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావిస్తానని, కౌన్సిల్ ఆమోదం మేరకు తాను నిర్ణయం తీసుకుంటానని హామీనివ్వడంతో పరిస్థితి వారు శాంతిం చారు. కౌన్సిల్ ఆమోదం ఎలా ఉంటుందో కొన్నాళ్ల పాటు ఎదురు చూడాల్సిందే.

రామగోపాల్‌రెడ్డి నామినేషన్‌కు తరలిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర-వేంపల్లె: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసన మండలి టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి వేంపల్లె నుంచి అనంతపురానికి భారీ సంఖ్యలో వివిధ వాహనాలల్లో తెలుగు తమ్ముళ్లు తరలివెళ్లారు. రామగోపాల్‌రెడ్డి గెలుపు ఖామయంటూ వారు ధీమా వ్యక్తంచేశారు. నామినేషన్ కార్యక్రమానికి తరలి వెళ్లిన వారిలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్, జిల్లా రైతు అధ్యక్షుడు బాలస్వామి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జగన్నాథ్ రెడ్డి,, దేవస్థానం మాజీ చైర్మన్ ఎద్దుల కొండ్రారాయుడు, వార్డ్ నెంబర్ కృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తిప్పారెడ్డి, పివి రమణ, పి మోహన్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, మైనార్టీ కార్యదర్శి పూల బక్షు. గోటూరు నాగభూషణం, మండల మైనార్టీ ఉపాధ్యక్షుడు షేక్ ఇలియాస్, మండల మైనార్టీ ప్రధాన కార్యదర్శి మాబు, షరీఫ్ అల్లా బకాష్, శివయ్య ,శేఖర్, ఎస్సీ నాయకులు శ్రీనివాసులు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మాలల సింహగర్జనను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - మైదుకూరు : మార్చి12న జరగబోయే మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలని మాల మహానాడు రాయలసీమ జిల్లాల కార్యదర్శి పొన్న తోట జయచంద్ర మాల మహానాడు కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జయచంద్ర ఆర్ అండ్ బి బంగ్లాలో విలేకరులతో మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం దళితుల పట్ల వివచ చూపుతోందని దళితులకు రావలసిన 27 ఎస్సీ సంక్షేమ పథకాలను రద్దు చేసింది. తిరిగి పునర్దరించాలని మాలల సింహగర్జన ద్వారా ప్రభుత్వానికి సందేశాన్ని పంపాలని ప్రభుత్వం వినని పక్షాన పోరాటం చేసి మన పథకాలను మనమే కాపాడుకోవాలని అవసరమైతే కలెక్టర్ రేటు ముట్టడికి కూడా వెనుకాడ వద్దని వారు పేర్కొన్నారు. దళితుల ప్రభుత్వమని చెప్పుకునే ఈ సీఎం దళితుల ద్రోహి అని దళితులకు ఎస్సీ కార్పొరేషన్ లో ద్వారా గత ప్రభుత్వాలు రుణాలు ఇచ్చేవి ఈ ప్రభుత్వం ఏకంగా కార్పొరేషన్ లో నిధులను నవరత్నాలకు మళ్ళించారు. నాలుగు సంవత్సరాల నుండి దళితులను మోసం చేస్తూనే ఉంది కాబట్టి ఉమ్మడి కడప జిల్లా రాజంపేటలో సింహగర్జన సభలో భవిష్యత్తు ప్రణాళిక రూపొందిం చుకొని మాలల అందరూ కలిసికట్టుగా పాల్గొని విజయవంతం చేసి మన సత్తా ఏంటో చూపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీల అకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జిల్లా అదనపు వైద్యాధికారి డా.ఎస్. ఖాదర్‌వల్లి బుధవారం ఎర్రగుంట్ల, చిలమకూరు పీహెచ్‌సీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన టీబీ, లెప్రసీ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయా వ్యాధుల సర్వే మరింత కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా పీహెచ్‌సీల వైద్యులు జ్యోత్స్న, సురేష్మా, సాయిచరిత, హెల్త్ ఎడ్యుకేటర్ నాగమునిరెడ్డి, సూపర్‌వైజర్ ఓబులేసు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్‌కు ఆప్ అవసరం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో ఆమ్ ఆద్మీపార్టీ ప్రజల మద్దతు కూడబెట్టేందుకు ఆ పార్టీ జిల్లా కన్వీనర్ సాజిద్ హుసేన్ ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాజిద్ మాట్లాడుతూ సమాజంలో మార్పు రావాలంటే మార్పు కోరుకునే ప్రజలు యువతీ యువకులు స్వచ్ఛంద సేవాగుణం కలిగిన వారు ప్రజా స్వచ్ఛంద సంస్థల మేధావులు అవినీతి వ్యతిరేకవాదులు నిరంతరం ప్రజల కోసం పాటుపడే ప్రజా నాయకులు ప్రతిఒక్కరు ముందుకొచ్చి చేయి చేయి కలిపితేనే ప్రజలకు అందాల్సిన అనేక పథకాలు ప్రజలకు స్వచ్ఛందంగా అందింపచేసి ప్రజలను మేలుకొలిపే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఇందుకు ఉదాహరణ ఢిల్లీలో ఆమ్ ఆద్మీపార్టీ ప్రభుత్వంలో ఆప్ అధినేత ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ చేసే ఉచిత కరెంటు విద్య వైద్యం తాగునిరు అవినీతి రహితపాలన అనేక పథకాలే ఇందుకు నిలువెత్తు నిదర్శనమన్నారు. కాబట్టి ప్రతిఒక్కరు పార్టీ బలోపేతం కోసం ఆమ్ఆద్మీ పార్టీలో సభ్యత్వం నమోదు చేయించుకోవాలని వారు ప్రజలను ఆప్ లోకి ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం జిల్లా కో కన్వీనర్ దాదాపిర్, జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా, బేరిలా శ్రీనివాసులు, సినియర్ నాయకులు, మహమ్మద్ గౌస్ పాల్గొన్నారు.

బిల్లులు లేకుండానే నాపరాయి రవాణా

గమ్యస్థానం వరకు వారిదే బాధ్యత- ఒక్కో లారీకి రూ.6వేలు వసూలు- చక్రం తిప్పుతున్న ఆ నలుగురు



విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల నుండి తమిళనాడుకు సరఫరా అవుతున్న నాపరాయి వ్యవహారంలో తవ్వే కొద్దీ అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. ప్రభుత్వ యంత్రాంగంలోని కొంత మంది అవినీతికి పాల్పడుతున్న కారణంగా అక్రమార్కులు అలాంటి వారి అండదండలతో దందాకు పాల్పడుతున్నారని చెప్పవచ్చు. ఎర్రగుంట్ల ప్రాంతంలో సుమారు 140 వరకు పాలీషింగ్ యూనిట్లు ఉన్నాయి. ప్రతి రోజు 25 నుండి 30వరకు లారీలు రాళ్లను తమిళనాడుకు రవాణా చేస్తుంటాయి. నిబంధనల మేరకు రాయల్టీ, సేల్స్ ట్యాక్స్ చెల్లించి నాపరాయిని తరలించాల్సి ఉంది. సహజంగా ఈ వ్యవహారం నిబంధనల ప్రకారం కొనసాగితే ప్రభుత్వానికి ఒక్కో లారీ ద్వారా సుమారు రూ.25వేల వరకు పన్నుల రూపంలో ఆదాయం లభిస్తుంది. కానీ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కిన అక్రమార్కులు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండానే లోడు లారీలను తరలిస్తుండడం విశేషం. కేవలం ఇన్వాయిస్ పేపరు మాత్రమే లారీలో ఉంటుంది. రాయల్టీ, ఇన్‌కమ్ ట్యాక్స్‌లకు సంబంధించిన పత్రాలు లారీలో ఉండవు. ట్రేడర్లు ఎర్రగుంట్ల నుండి తమిళనాడులోని పలు ప్రాంతాలకు రాళ్లను సరఫరా చేస్తుంటారు. ఇలాంటి ట్రేడర్లతో ఆ నలుగురు ఒక ఒప్పందం చేసుకొని ఆ విధానాన్ని అమలు చేస్తున్నారు. ఒప్పందం ప్రకారం ఎర్రగుంట్లలో లారీ కదిలిన క్షణం నుండి అన్‌లోడింగ్ పాయింట్ వరకు ట్రేడరుకు గానీ లారీ యజమానికి గానీ సంబంధం లేకుండా సరుకును సురక్షితంగా చేరుస్తారు. దారిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా గమ్యస్థానం చేర్చే బాధ్యతను ఆ నలుగురు తీసుకుంటారు. ఇందుకు గాను ట్రేడరు ఒక్కో లారీకి రూ.6వేలు వంతున చెల్లించడం జరుగుతోంది. ఇలా ఒప్పందం చేసుకున్న అక్రమార్కులు, రవాణా శాఖ, పోలీసు వ్యవస్థలతో ముందే ఒక అంగీకారానికి వచ్చి నెల మామూళ్లు సమర్పిస్తారని విశ్వసనీయ సమాచారం. విజిలెన్స్ యంత్రాంగంలోని కింద స్థాయి సిబ్బందికి కూడా వీరు తాయిలాలు సమర్పిస్తారని తెలిసింది. ఫలితంగా విజిలెన్స్ దాడుల సమాచారం ఆ నలుగురికి ముందు గానే తెలిసిపోవడం, ఆ రూట్లలో కాకుండా లారీలను ఇతర మార్గాల ద్వారా మళ్లించడం జరుగుతుందని తెలుస్తోంది. ఇలా అక్రమా ర్కులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ యధేచ్ఛగా రాళ్లను రవాణా చేస్తూ రూ.లక్షలు ఆర్జిస్తున్న దృశ్యం ఎర్రగుంట్లలో స్పష్టంగా కనిపిస్తోంది. నిన్న మొన్నటి వరకు సాధారణ జీవితం గడిపే కొందరు ట్రేడర్లు, ఆ నలుగురు నేడు విలాసవంతమైన జీవితాలను అనుభవిస్తున్నారు. ఖరీదైన వాహనాల్లో తిరుగుతున్నారు. అనతికాలంలోనే వీరు ధనవంతులుగా మారడం వెనుక అక్రమ రవాణా అనే అంశం దాగి ఉంది. జిల్లాలోని విజిలెన్స్ అధికారులు తమ కిందిస్థాయి సిబ్బందికి కూడా సమాచారం ఇవ్వకుండా కట్టుదిట్టమైన చర్యలతో దాడులకు దిగితే అక్రమ రవాణాను అరికట్టే వీలుంది. తద్వారా ప్రభుత్వ ఆదాయానికి మార్గం సుగుమం అవుతుంది.

నిఘా మరింత పటిష్టం - విజిలెన్స్ ఎస్పీ ఉమామహేశ్వరరావు: నాపరాయి అక్రమ రవాణాకు సంబంధించి తాము నిఘాను మరింత పటిష్టపరుస్తామని విజిలెన్స్ ఎస్పీ ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు. తమ పరిధిలో రవాణాకు సంబంధించిన రూట్లను నిర్దేశించుకొని తనిఖీలు చేస్తున్నామని ఈ వ్యవహారాన్ని మరింత పటిష్టపరుస్తామని ఆయన చెప్పుకొచ్చారు.

ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ఘన నివాళి

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం స్వర్గీయ ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ఆ పార్టీ శ్రేణులు ఘన నివాళులు అర్పించారు. నరసింహారెడ్డి 176వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎఐసిసి ప్రతినిధి తులసిరెడ్డి మాట్లాడుతూ1857లో జరిగిన ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో (సిపాయిల తిరుబాటు) పదేళ్ల వయసు నుంచే ఆంగ్లేయుల దుష్టపాలనపై తిరుగుబాటు చేసి వీరమరణం పొందిన ప్రథమ భారత స్వాతంత్ర సమరయోధుడు స్వర్గీయ నరసింహారెడ్డి అన్నారు. నరసింహారెడ్డి పోరాట పటిమ, వీరత్వం ప్రతి తెలుగువాడికి, బారతీయుడికి స్ఫూర్తిదాయకమన్నారు. నరసింహారెడ్డి పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుష్ట పాలనపై పోరాటం సాగించాలని తులసిరెడ్డి పిలుపునిచ్చారు.

అబ్దుల్‌కలామ్‌ఆజాద్ అసలైన జాతీయవాది: ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు, భారతరత్న స్వర్గీయ మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ అసలైన జాతీయవాది అని డాక్టర్ తులసిరెడ్డి కొనియాడారు. వేంపల్లె కాంగ్రెస్ కార్యాలయంలో కలామ్ ఆజాద్ 65వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ జాతీయ అధ్యక్షులు, భారత తొలి కేంద్ర విద్యాశాఖ మంత్రిగా అటు కాంగ్రెస్‌పార్టీకి ఇటు దేశానికి ఎన్నో సేవలు చేశారన్నారు. హిందూ యవనికతకు ఆజాద్ కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, ఉత్తన్న, రామకృష్ణ, చెన్నకేశవ, వెంకటేశ్, బద్రి, రాఘవయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులతో మమేకం



విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక బాలుర, రాణివనం ప్రాంతంలోని స్టేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను మండల విద్యాశాఖాధికారి సుబ్బారావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. సబ్జెక్టులలోని పాఠ్యాంశాల వారీగా విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించారు. వందశాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించేలా తగు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం ఆయన ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. గతేడాది ఫలితాలను దృష్టిలో ఉంచుకొని ఈమారు మెరుగైన ఫలితాల కోసం విద్యార్థులను సన్నద్దం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, సీఆర్‌పీ రాజు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపిద్దాం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : గ్రాడ్యుయేట్ ఎన్నికల దృష్ట్యా నేడు బుధవారం ఒంటిమిట్ట టౌన్‌లో మండల టిడిపి నేతలతో కలిసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చెంగల్‌రాయుడు తెలుగుదేశం పార్టీ బలపరిచిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ఉదయం 7 గంటల నుండి మార్నింగ్ వాక్ చేస్తూ ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని మీ అమూల్యమైన ఓటుని భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డికి వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయానికి ఇక్కడి నుంచే నాంది పలకాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ రాష్ట్ర అభివృద్ధిని, యువత, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పని చేస్తుందని ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని, ఈసారి రాంగోపాల్ రెడ్డికి ఓటువేసి గెలిపించి వైకాపా ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు అంగదాల వెంకటసుబ్బయ్య, రాష్ట్ర టీడీపీ మహిళా కార్యదర్శి ఓబినేని సుబ్బమ్మ, టీడీపీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలిరాయుడు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నామాల వెంకటయ్య, కొత్తపల్లి వెంకటయ్య, చింతగింజల సుబ్రమణ్యం, ఆంజనేయులు రెడ్డి, నామాల వెంకటసుబ్బయ్య, లాయర్ ఆదినారాయణ, ఉన్నం కిరణ్‌కుమార్, లాయర్ రాందాస్, డాక్టర్ జిలానీ, మామిళ్ల కృష్ణయ్య, మోదగల నరసింహులు, మామిళ్ల ఈశ్వరయ్య, టీడీపీ రాజంపేట నియోజకవర్గం అధ్యక్షుడు మోదగల హరి, కొత్తపల్లె అయ్యవారయ్య, బీసీ నాయకుడు మీనుగ వెంకటరమణ, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు మౌలాలి, చౌదయ్య, ఉగ్గురారపు వెంకటరమణ, కల్లా యల్లయ్య, ఆలూరి వెంకటసుబ్బయ్య, ఈశ్వరయ్య, పి.సురేష్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకును తనిఖీ చేసిన తాసిల్దార్ విజయ కుమారి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలోని నరసింగ పల్లె సమీపంలో ఉన్న భారత్ పెట్రోలియం పి.ఎస్.ఆర్ ఫిల్లింగ్ స్టేషన్ను ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పోరుమామిళ్ల తాసిల్దార్ విజయ్‌కుమారి వారి సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెట్రోల్ బంక్ నందు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కల్పించినటువంటి సదుపాయాలను వినియోగదారులకు సక్రమంగా అందించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ యానాదయ్య, వీఆర్వో రామలక్ష్మమ్మలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థ రహిత సమాజం కోసం కృషి చేయాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణానికి మానవాళికి హానికరమని, ప్లాస్టిక్ వ్యర్థ రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవీంద్రనాథ్ తెలియజేశారు. ప్రభుత్వ పురుషుల కళాశాల సిబ్బంది, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది సంయుక్తంగా కలిసి ప్రభుత్వ పురుషుల కళాశాల మైదానములోని ప్లాస్టిక్ వ్యర్థాలను, చెత్తను పాత సీసాలను తొలగించారు. అనంతరం మైదానంలో నడకకు వచ్చేటువంటి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ అంకాల నాగరాజు, డాక్టర్ శివరామకృష్ణ, డాక్టర్ సావిత్రి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, అధ్యాపకులు డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ భూషణ్ రెడ్డి, డాక్టర్ నాగేశ్వరరాజు, హజరతయ్యా, వెంకటలక్ష్మి, డాక్టర్ కృష్ణవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

రైల్వే గేట్ సమస్యలతో ప్రయాణికులకు తీరని కష్టాలు

విశాలాంధ్ర - కమలాపురం : కమలాపురం నగరంలోని రైల్వే స్టేషన్ చీటికీ మాటికి ప్రతి రోజూ ఎప్పుడు పడితే అప్పుడు గేటు మూయడంతో పాటు ఒక్కో సారి మూడు, నాలుగు ట్రైన్‌లు పాస్ అయ్యేంత వరకు గేట్ తెరవని పరిస్థితుల్లో ప్రయాణికులు ఒక ప్రక్క గేటు వేసే సమయంలో వేగంగా తమ వాహనాలను గేట్ దాటించడం పరిపాటే అయ్యింది. అయితే అదే క్రమంలో గత సంవత్సరం కూడా ఇదే మాదిరి ఒక స్కూటర్ పై ఇద్దరు వ్యక్తులు గేట్ దాటే క్రమంలో గేట్ వాహన దారుడిపై పడి తలకు బలమైన గాయాలై మృతి చెందిన విషయం ప్రజలకు, రైల్వే గేట్ మెన్‌లకు అందరికీ విదితమే. అయినా కూడా గేట్ మెన్ గేట్ వేసే క్రమంలో వచ్చే వాహనదారులను గమనించకుండా గేట్ వేయడం ఒక ఎత్తయితే గేటు వేస్తున్న క్రమంలో వాహనదారులు వేగంగా తమ వాహనాలను దూర్చడం ఇంకో ఎత్తు. ఇంకెంత కాలమో ఇలాంటి కష్టాలు ప్రయాణికుల భరించాలని పలువరు వాపోతున్నారు.

ప్రభుత్వ అరాచకాలను అడ్డుకోవాలి

విశాలాంధ్ర-కొండాపురం: రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజార్టీతో గెలిపించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అరాచకాలను అడ్డుకోవాలని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దేవగుడి భూపేష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని రామిరెడ్డిపల్లి గ్రామంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భూపేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన గ్రామంలో ప్రతి ఇంటికి వెల్లి వైకాపా ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు ప్రజలకు వివరించారు. మార్చి 13వ తేదిన జరిగే పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇందుకోసం నాయకులు సమన్వయంతో పనిచేసి పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని కోరారు. పట్టభద్రుల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని కష్టపడితే విజయం మనదే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల యువనాయకులు గోరుశెట్టి బాబు, రంగారెడ్డి, బాలరాజు, రమణారెడ్డి పాల్గొన్నారు.

2వ రోజు ప్రకాష్‌నగర్‌లో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు రూరల్ మండల పరిధిలోని ప్రకాష్‌నగర్‌లో 2వ రోజు ఇదేం ఖర్మ కార్యక్రమం లో భాగంగా 29వ రోజు టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి నిరుద్యోగులకు మోసం చేశారని అన్నారు. ఈ వైకాపా ప్రభుత్వం ఒక్క పరిశ్రమ అయినా స్థాపించారా అని ప్రశ్నించారు. ప్రొద్దుటూరులో అభివృద్ధి ఏం జరగలేదని అన్నారు. ఒక్క ఛాన్స్‌తో మన రాష్ట్రం వెనక్కు వెళ్లిందని అన్నారు. పెరిగిన నిత్యావసరాల ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అపద్దపు వాగ్దానాలు చెప్పి వైకాపా అధికారంలోకి వచ్చిందని అన్నారు. ప్రొద్దుటూరులో అవినీతి పెరిగిపోయిందని, మట్కా క్రికెట్ బెట్టింగ్, జూదం లాంటివి ఎక్కువ అయ్యాయని అన్నారు. రోజుకొక ప్రజా విధానాలతో ప్రజలపై ఆర్థిక భారాలను మోపుతున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక పూర్తిగా విస్మరించారని అన్నారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రాకపోగ, జే-ట్యాక్స్ భయంతో కంపెనీలు పక్క రాష్ట్రాలకు పారిపోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి, ఇల్లూరు శ్రీనివాసులు, ఫక్కీరయ్య, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులు యాదవ్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు తమ్మిశెట్టి సురేంద్ర, టీఎన్‌టీయూసీ పట్టణ కార్యదర్శి తమ్మిశెట్టి శ్రీనివాసులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేసిన అడిషనల్ డీఎంహెచ్ఓ

విశాలాంధ్ర - కమలాపురం : నగర పంచాయతీ పరిధిలోని మూడు రోడ్ల కూడలి వద్ద ఉన్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను అడిషనల్ డీఎం అండ్‌హెచ్ఓ ఖాదరవల్లి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను పరిశీలించారు. అనం తరం యుపిహెచ్‌సికి వివిధ వ్యాధులతో వస్తున్న రోగులకు మంచి వైద్యం అందించాలని తెలిపారు. అనీమియా, హై రిస్క్ గర్భిణీ స్త్రీలను ఏ విధంగా రెఫర్ చేస్తున్నారని అడిగి తెలుసు కున్నారు. మందుల కొరత ఏమైనా ఉందా, ఇంకా రావాల్సిన పరికరాలు ఉన్నాయాని వైద్యాధికారి డాక్టర్ నందకుమార్‌ను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో యుపిహెచ్‌సి , స్టాఫ్ నర్సులు, డేటా ఎంట్రీ ఆపరేటర్ శ్రీనివాసుల రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పాత నేరస్తులకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర- మదనపల్లి రురల్: మదనపల్లి టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ మురళీ కృష్ణ. అన్నమయ్య జిల్లా ఎస్పీ వి హర్ష వర్ధన్ రాజు ఆదేశాల మేరకు మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ కేశప్ప పర్యవేక్షణలో మార్చి నెలలో జరగబోయే శాసన మండలి ఎన్నికల సందర్భంగా. నేరచరిత్ర కలిగిన మరియు పాత నేరస్తులు, గంజాయి కేసులలో పట్టుబడి జైలుకు వెళ్లి వచ్చిన ముద్దాయిలను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. మరలా ఏదైనా నేరాలకు పాల్పడిన గాని ఎన్నికల సందర్భంగా ఎలాంటి గొడవలు సృష్టించిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. వారిని మదనపల్లి తహసిల్దారు వద్ద బైండోవర్ చేయడం జరిగిందని సిఐ తెలియజేశారు.

అంబేద్కర్ భవనానికి స్థలాన్ని కేటాయించాలి

దళిత సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

విశాలాంధ్ర-పీలేరు : అన్నమయ్య జిల్లా పీలేరు మండల రెవెన్యూ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ భవనానికి స్థలాన్ని కేటాయించాలని మాలమహానాడు, యం.ఆర్.పి.యస్. ఆధ్వర్యంలో జిల్లా పాలనాధికారి గిరీషా పి.యస్.వినతిపత్రాన్ని సమర్పించారు దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా పీలేరు మండలంలో అంబేద్కర్ భవనం కోసం స్థలం కేటాయించాలని జిల్లా, మండల స్థాయి, అధికారులకు వినతిపత్రాలు సమర్పించడం జరిగింది వినతిపత్రాల మేరకు ఇదివరలో భవన నిర్మాణం కోసం అనువు లేనిచోట స్థలాన్ని కేటాయించారు ఐతే పీలేరు మండలంలో ప్రభుత్వ భూముల దురాక్రమణలో భాగంగా గూడరేవు పల్లి గ్రామం రెవెన్యూ దాఖలా సర్వే నెం 200/3 లో 0.53 సెంట్ల భూమిని రెవెన్యూ శాఖ స్వాధీనం చేసుకున్నారు. కావున ఆ స్థలాన్ని అంబేద్కర్ భవనం కొరకు కేటాయించాలని అలాగే అజంతా టాకీస్ మిట్ట నుండి మేకలవాని కాలువ రోడ్డు దురాక్రమణకు గురై అక్రమ కట్టడాలకు నిలయంగా మారడంతో పాఠశాలలకు వెళ్ళు విద్యార్థులకు,ప్రజలకు,రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున, రాయలసీమ జిల్లాల కార్యదర్శి నగరిమడుగు సుబాష్, యం.ఆర్.పి.యస్, రాష్ట్ర నాయకులు నడిమికండ్రిగ సుధాకర్ బాబు,తిమ్మయ్య, గుండ్లురూ రవీంద్ర బాబు,ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఏకసభ్య కమీషన్ ద్వారా బోయలకు సమన్యాయం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఏకసభ్య కమీషన్ ద్వారా బోయలు/వాల్మీకి సామాజికవర్గ ప్రజలకు ఆమోదయోగ్యమైన, న్యాయబద్ధమైన రిజర్వేషన్ సదుపాయాన్ని కల్పిస్తుందన్న ఆశాభావాన్ని.. రాష్ట్ర ఏకసభ్య కమీషన్ చైర్మన్ శామ్యూల్ ఆనంద్ కుమార్ వ్యక్తం చేశారు. బుధవారం కలెక్టరేట్ లోని విసి హాలులో బోయ/వాల్మీకి సామాజిక వర్గాన్ని ఎస్టీలో చేర్చాలనే అంశంపై అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ఏక సభ్య కమీషన్ చైర్మన్ శామ్యూల్ ఆనంద్ కుమార్ జిల్లా ఎస్సి, ఎస్టీ కార్పొరేషన్ల ఈడి డా.హెచ్. వెంకటసుబ్బయ్య, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి డా.వి.బ్రహ్మయ్యలతో కలిసి సంబంధిత వర్గాల ప్రజల నుండి అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఏక సభ్య కమీషన్ శామ్యూల్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సామాజిక, రాజకీయ న్యాయం కల్పిస్తూ ఆదర్శ ప్రభుత్వంగా ఆధారభిమానాలను అందుకుంటోందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొన్నేళ్లుగా బోయలను ఎస్టీల్లో చేర్చాలనే డిమాండును త్వరితగతిన పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధ్యయనం చేసేందుకు ముందడుగు వేసి ఏక సభ్య కమీషన్ ను ఏర్పాటు చేసి అధ్యయనం చేపట్టడం అభినందనీయం అన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ద్వారా రాష్ట్రంలోని బోయ/ వాల్మీకి సామాజిక వర్గ ప్రజలకు న్యాయబద్ధమైన, ఆమోదయోగ్యమైన రిజర్వేషన్ సదుపాయం అందనుందన్నారు. అనంతరం సమావేశానికి హాజరైన పలువురు బోయలు తమను ఎస్టీలో చేర్చాలనే అంశాన్ని బలపరుస్తూ వారివారి అభిప్రాయాలను వెల్లడించారు. అలాగే బోయలు ఎస్టీల్లో చేరిస్తే రిజర్వేషన్ దృష్ట్యా వారికి ఎదురయ్యే పరిణామాలను పలువురు ఎస్టీలు కమీషన్‌కు వివరించారు. ఈ సందర్భంగా పలువురు బోయ సామాజిక వర్గానికి చెందిన వారు మాట్లాడుతూ ప్రస్తుతం బోయ కులానికి చెందిన వారు చాలా వెనుకబడి ఉన్నాయని అడవుల్లోనే జీవనం సాగించే తాము కులవృత్తి లేక, జీవనాధారం సరిగా లేక దీని స్థితిలో ఉన్నామని, వలసలు వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఈ కారణంగా విద్య, ఉద్యోగ అవకాశాలు కూడా కోల్పోతున్నామని, సమాజంలో అందరితో సమంగా జీవించలేకున్నామన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గత బ్రిటీష్ ప్రభుత్వంలోనే.. బోయ, వాల్మీకి కులాలను ఎస్టీలుగా గుర్తింపు పొందిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ఐదు ఏజెన్సీ ప్రాంతాలు ఉన్న జిల్లాల్లో మాత్రమే బోయలు ఎస్టీలుగా గుర్తించబడ్డారని.. మిగతా జిల్లాల్లో బోయాలకు చాలా అన్యాయం జరుగుతోందన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎస్టీలుగా గుర్తింపబడుతున్న బోయలకు మన రాష్ట్రంలో కూడా ఎస్టీలుగా గుర్తింపు నివ్వవాలన్నారు. సమావేశం అనంతరం పలువురు... వినతి పత్రాలను ఏకసభ్య కమీషన్ చైర్మెన్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోయ/వాల్మీకి కమీషన్ డైరెక్టర్ లోమడ నారాయణ స్వామి, కడప పట్టణానికి చెందిన విశ్రాంత ఎస్టీఓ భోగ్యం వెంకటరమణ, చిన్నమండ్యం మండలం పడమటికోనకి చెందిన ఎర్రమాని రామచంద్ర, తవ్వరిపల్లె సచివాలయ ఉద్యోగి యు.సునీల్, ఎర్రగుంట్లకు చెందిన సుంకర నాగేశ్వర, గాలివీడుకు చెందిన గోరాన్‌చెరువుకు చెందిన విశ్రాంత వేల్ఫేర్ ఆఫీసర్ గాదినేని వెంకట నారాయణ, పులివెందులకు చెందిన అగ్రహారం పెద్దిరాజు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



జాతీయ స్థాయి టెన్నిస్ డబుల్స్ విభాగంలో ఛాంపియన్‌గా నిలిచిన హెూంగార్డ్

విశాలాంధ్ర-కడప క్రైం : జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో హెూమ్ గార్డ్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్.కె దస్తగిరి టెన్నిస్‌లో మరిన్ని విజయాలు సాధించాలని జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆకాంక్షించారు. కడప నగరంలో ఈ నెల 15 నుండి 21 వరకు నిర్వహించిన ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ పోటీల్లో 35 ప్లస్ డబుల్స్ విభాగంలో తన పార్టనర్ అరుణ్‌కుమార్ రెడ్డితో కలిసి ఛాంపియన్ షిప్ గెలుపొంది విజయబావుటా ఎగరేసాడు. ఈ నేపథ్యంలో బుధవారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్.పి దస్తగిరిని ప్రత్యేకంగా అభినందించారు. అకుంఠిత దీక్ష, పట్టుదల ఉంటే ఏమైనా సాధించవచ్చని దస్తగిరి నిరూపిం చారని, మున్ముందు మరిన్ని విజయాలు సాధించాలని జిల్లా ఎస్.పి ఆకాంక్షించారు. దస్తగిరి మాట్లాడుతూ జిల్లా ఎస్.పి అన్బురాజన్ ప్రోత్సాహంతో తాను విజయాలు సాధించగలి గానని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు డి.ఎస్.పి ఎస్.ఆర్ వంశీధర్ గౌడ్, ఆర్.ఎస్.ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా పి. రామసుబ్బారెడ్డి నామినేషన్ దాఖలు

ఆయన విజయానికి కృషి చేయాలి: ఎంపీ అవినాష్ రెడ్డి, డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా వైసిపి అభ్యర్థి గా మాజీ మంత్రి పి. రామ సుబ్బారెడ్డి నామినేషన్ ను బుధవారం కడప కలెక్టరేట్‌లో ఎన్నికల అధికారి జేసి సాయి కాంత్‌వర్మకు డిప్యూటి సిఎం అంజాద్‌బాష, కడప నగర మేయర్, వైఎస్సార్సీపీ వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు సురేష్‌బాబు, బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధ, ఎమ్మెల్సీ అభ్యర్థి రామ సుబ్బారెడ్డిలు నామినేషన్ పత్రాలను సమర్పించారు. అంతకుముందు కడప నగర శివారులోని శిల్పారామం నందు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో డిప్యూటీ సీఎం అంజాద్ భాష, కడప ఎంపీ అవినాష్ రెడ్డి, కడప మేయర్, వైఎస్ఆర్సి పి జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు, రాయచోటి ఎమ్మెల్యే, అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డిల ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ అభ్యర్థి రామసుబ్బారెడ్డి విజయానికి కృషి చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి, మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా నన్ను గెలిపించాలని కోరారు. వైఎస్ఆర్సిపి నియమాల ప్రకారం క్రమశిక్షణతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కమలాపురం శాసనసభ్యులు పి.రవీంద్రనాథ్ రెడ్డి, జమ్మలమడుగు శాసనసభ్యులు సుధీర్ రెడ్డి, కోడూరు శాసనసభ్యులు శ్రీనివాసులు, జడ్పీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా, ఎమ్మెల్సీ రామచంద్రయ్య, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, వైఎస్ఆర్సిపి కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాగేష్‌కు మెమొంటో అందజేత

విశాలాంధ్ర-వేంపల్లె: టీమ్ జగనన్న యాప్ ద్వారా టాప్-2లో ఫర్మార్‌గా నిలిచిన నాగేష్‌కు టీమ్ జగనన్న తరుపున మెమెం టో లభించింది. ఈ మెమొంటోను బుధవారం సర్పంచు ఆర్ శ్రీనివాసులు చేతుల మీదుగా అంద జేశారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా యువజన విభాగ ప్రధాన కార్యదర్శి ఆవి కసిరెడ్డి, భూషణం, బ్రహ్మ పాల్గొన్నారు.

పెట్రోల్ బంకులు తనిఖీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పురపాలిక పరిధిలోని పలు ఫిల్లింగ్ స్టేషన్లకు (పెట్రోల్ బంకులు) బుధవారం మండల తాహసీల్దార్ నాగేశ్వరరావు సారధ్యంలో తనిఖీలు జరిగాయి. ఈ సందర్భంగా బంకుల పరిసరాలు, రీడింగ్ యంత్రాల పనితీరు, రీడింగ్ నమోదు, పెట్రోల్ నాణ్యతతో పాటు అక్కడి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నిబంధనల మేరకు వినియోగదారులకు ఇంధనం నింపాలని ఎలాంటి అవకతవకలకు ఆస్కారం ఇవ్వరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఓ మాధవి, కంప్యూటర్ ఆపరేటర్ విజయ్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

మెకానిక్ షాపు దగ్ధం

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల పట్టణం లో సప్తగిరి లాడ్జి వెనుకబాగాన ఉన్న ఓ మెకానిక్ షాపు దగ్ధమైంది. వివరాల్లోకి వెళితే.. పులివెందులకు చెందిన దౌలత్‌ఖాన్ బైకు మెకానిక్ ఇక్కడ షాపు నిర్వహి స్తున్నాడు. బైకులు రిపేరు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి 8గంటల వరకు విధులు నిర్వహించారు. ఆ తర్వాత సుమారు 11 గంటల ప్రాంతంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించాయి. విషయం తెలుసుకున్న దౌలత్‌ఖాన్ షాపు వద్దకు వెళ్లి పరిశీలిస్తే అప్పటికే సాపు పూర్తిగా కాలిపోయింది. అనంతరం విపత్తుల నిర్వహణశాఖ అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను పూర్తిగా ఆర్పేశారు. తనకు జీవనాధారమైన షాపు పూర్తిగా కాలిపోవడం ద్వారా తీవ్రంగా నష్టపోయానని, ప్రభుత్వపరంగా ఆదుకోవాలని షాపు నిర్వాహకుడు దౌలత్‌ఖాన్ ఈ సందర్భంగా విజ్ఞప్తిచేశారు.

రామసుబ్బారెడ్డిని కలిసిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి పి రామసుబ్బారెడ్డిని బుధవారం పులివెందుల వైసీపీ నేతలు కలుసుకున్నారు. స్థానిక సంస్థల కోటా నుంచి రామ సుబ్బారెడ్డిని వైసీపీ అభ్యర్థిగా సీఎం జగన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పులివెందుల మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, పౌరసరఫరాశాఖ రాష్ట్ర డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్లు పార్నపల్లె కిశోర్, కోడి రమణ, డానియల్, కొండలరావు, ఖాదర్‌బాషా, రాజశేఖర్‌రెడ్డి, గండి రాము, ప్రభుదాస్‌లు కలుసుకుని శు భాకాంక్షలు తెలియజేశారు.

11వ వార్డులో "ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి"

విశాలాంధ్ర - కమలాపురం : టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు నగర పరిధిలోని 11వ వార్డులో "ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి" భాగంగా తెలుగుదేశం జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాషా, పార్టీ నాయకులు కలిసి ఇంటి ఇంటికి వెళ్ళి ఈ ప్రభుత్వంలో నగర ప్రజలు పడుతున్న ఇబ్బందులపై అభిప్రాయాలు తెలుసుకుని, పార్టీ ఇచ్చిన అభిప్రాయ సేకరణ పత్రంలో వివరములు సేకరించి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ నిర్దేశించిన ఫోన్ నెంబర్ 9261292612 కి మిస్డ్ కాల్ ఇవ్వమని, రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాఘవరెడ్డి జంపాల నరసింహారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, పల్లె రామునిరెడ్డి, రేలా చంద్ర శంకర్ యాదవ్, చిన్న కృష్ణారెడ్డి, గంగవరం ప్రసాద్ రెడ్డి, యశ్వంత్, రవీంద్రారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, చంద్ర రెడ్డి, సుబ్బారెడ్డి, మీసాల ఎల్లారెడ్డి, ప్రవీణ్ కుమార్, మిరిన్ల ప్రసాద్, శ్రీ లక్ష్మీనారాయణ, గండి గోపాల్, ప్రవీణ భాగ్యలక్ష్మి మోదిన్ బి పాల్గొన్నారు.

నరసింహారెడ్డి పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకోవాలి

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: ప్రతి విద్యార్థి భారత స్వాతంత్ర్య సమర యోధుడు ఉయ్యాల వాడ నరసింహారెడ్డి పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎమ్ బేగ్ అన్నారు. స్థానిక ఆహార విజ్ఞానశాస్త్ర సాంకేతిక కళాశాలలో బుధవారం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 176వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసిం హారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం బేగ్ మాట్లాడుతూ భారతదేశ స్వాతం త్ర్యంతో పాటు రైతు సమస్యల కోసం పోరాడిన గొప్ప నేత అని కొనియాడారు. విద్యార్థులందరూ కూడా ఉయ్యాలవాడ జీవిత చరిత్ర నుంచి ధైర్యంగా హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆఫీసు ఇంచార్జ్ డాక్టర్ జయమ్మ, ఉపాధ్యాయులు డాక్టరు యల్. ఏడుకొండలు, ఆర్ అరుణ, కె. నివేధిత,కె. రాజేష్, మురళి పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను కలిసిన వైఎస్ఆర్ ఏఎఫ్‌యూ వీసీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీ వైస్ ఛాన్స లర్‌గా ప్రొఫెసర్ బి.ఆంజనేయ ప్రసాద్ బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిం దే. బుధవారం సీఎం క్యాంప్ కార్యాలయం లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీకి మొట్ట మొదటి వైస్ ఛాన్సలర్‌గా నియమించినందుకు ధన్యవాదా లు తెలియజేశారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ యూనివర్సిటీ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని తెలియజేశారు. అలాగే డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీ దేశంలోనే ప్రత్యేకమైన విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కే. హేమచంద్రారెడ్డి పాల్గొన్నారు.

అనాథ శవాల అంత్యక్రియలకు సహకరిస్తా : సీఐ మంజునాథ్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : అనాథ శవాల అంత్యక్రియలు ఖర్చుతో కూడుకున్న వ్యవహార మైనందున ఇందుకు తాను అన్ని విధాలుగా సహకరిస్తా నని, తన సొంత ఖర్చులతో దహన సంస్కారాలు చేపడుతా నని ఎర్రగుంట్ల అర్బన్ సీఐ మంజునాథరెడ్డి స్పష్టం చేశారు. మండల పరిధిలోని తిప్పలూరు గ్రామంలోఉన్న ఎద్దుల పెద్ద శేషమ్మ అనాథ వృద్ధాశ్రమంలో మృతి చెందిన బేతంచర్ల సత్యరాజు మృతదేహానికి బుధవారం ఆశ్రమ నిర్వాహకులు అంత్యక్రియలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న సీఐమంజునాథరెడ్డి కూడా పాడే మోసి తనలో ఉన్న మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన భవిష్యత్‌లో కూడా ఇలాంటి అంత్యక్రియలకు అయ్యే ఖర్చు భరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో ఆశ్రమ చైర్మన్ ఎద్దుల నాగేంద్ర, మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గ జనసేన పార్టీ బాధ్యులు శ్రీరామ్‌వంశీ, అభి ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ విజయ్‌బాబు, ముదిరాజ్ యువజన సంఘం అధ్యక్షులు రాము, కానిస్టేబుల్ సుబ్బరాయుడుతో పాటు గోవర్ధన్, వినయ్‌కుమార్‌రెడ్డి, సురేంద్ర, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి రవీంద్రారెడ్డి గెలుపునకు కృషి

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసన మండలి వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి గెలుపునకు కృషి చేస్తున్నట్లు 26వ వార్డు కౌన్సిలరు లక్ష్మిప్రసన్న తెలిపారు. 26వ వార్డు పరిధిలో బుధవారం ఆమె రవీంద్రారెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా రవీంద్రారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. లక్ష్మిప్రసన్న మాట్లాడుతూ పట్టభద్రులు, అలాగే ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంపై రవీంద్రారెడ్డికి స్పష్టమైన అవగాహన ఉందన్నారు. వీరి పరిష్కారం కోసం రవీంద్రారెడ్డి కృసి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఓ మంచి ఆలోచనతో రవీంద్రారెడ్డిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయగా, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరిచారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఎలాంటి వ్యతిరేకలేదన్నారు. జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే వైసీపీ అభ్యర్థుల విజయానికి దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు వై పద్మనాభరెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాయల్ రషీద్ కుటుంబాన్ని పరామర్శించిన తులసి రెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప నగరం లో గత 40 సంవత్స రాలుగా రాయల్ ఫోటో స్టూడియో నిర్వహిస్తూ, అనేక ప్రభుత్వ కార్యక లాపాలను, ప్రైవేటు కార్యకలాపాలను ఎప్పటి కప్పుడు చిత్రీకరిస్తూ, తలలో నాలుకలా కడప ప్రజల, అధికారుల, రాజకీయ నాయకుల, కళాకారుల ప్రశంసలు అందుకున్న రాయల్ రషీద్ అకాల మరణం కళా రంగానికి తీరని లోటు అని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి అన్నారు. కడప నగరంలోని రెండవ గాంధీ విగ్రహం వద్ద గల రాయల్ రషీద్ కుటుంబ సభ్యులను కరీముల్లా, షబ్బీర్, రషీద్ ధర్మపత్ని ని వారి పిల్లలను నేడు తులసి రెడ్డి కలిసి పరామర్శించారు. రషీద్ ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ తరఫున ఎల్లవేళలా సహాయంగా ఉంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నరెడ్డి తులసిరెడ్డి, కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, రామకృష్ణ, అమర్, ఉత్తన్న, శివ, సత్యం పాల్గొన్నారు.

యాప్‌లు క్లిక్ చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి: దిశ డిఎస్పీ

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: సం క్షిప్త సమాచార సంచార వాహిని (సెల్‌ఫోన్) ద్వారా లోన్‌యాప్‌లు లేదా ఉద్యోగ యాప్‌లను క్లిక్ చేసేటప్పుడు జాగ్రత్తలు తీసు కోవాలని దిశ డిఎస్పీ వాసుదేవన్ వెల్లడించారు. స్థానిక జెఎన్‌టియు కళాశాలలో బుధవారం సైబర్ నేరాలు సఖి అను అంశాలపై విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అవసరమైన రీతిలో అవసరమైనంత మాత్రమే నెట్ ద్వారా ఉపయోగించుకోవాలన్నారు. డిఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎవరి వ్యక్తిగత చరిత్ర గురించి వారి మొబైల్ ద్వారా చెబుతుందన్నారు. ప్రిన్సిపల్ వసుంధర మాట్లాడుతూ చదువులు, ఉద్యోగాలకి సంబంధించిన విషయాలకు మాత్రమే అంతర్జాలాన్ని వినియోగించుకోవాలన్నారు. కడప వన్‌స్టాప్ సెంటరు కో ఆర్డినేటరు సునీత మాట్లాడుతూ మన చుట్టూ రోజు రోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాలు అంటే లోన్ యాప్ ల ద్వారా డబ్బులు పోగొట్టుకోవటం, మెసేజ్ లేదా లింక్ ను క్లిక్ చేయడం ద్వారా చాలామంది తమ ఖాతాలో నుండి డబ్బులను పోగొట్టుకుంటున్నారన్నారు. అలాగే చిన్నపిల్లలను సైతం అసభ్యకర చిత్రాలతో పాడు చేస్తున్నారని, ఎంతోమంది తెలిసి తెలియని పసివయస్కులను మభ్యపెట్టి చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వెల్లడించారు. వీటన్నింటిపై అవగాహన చాలా అవసరం. విద్యార్థులుగా మీరు అవగాహన పొంది మీ చుట్టూ మీ కుటుంబ సభ్యులకు వాటిపై అవగాహన కల్పించటం చాలా అవసరమని తెలిపారు. డబ్బులు వేరే అకౌంట్ లోకి వెళితే ఏ నెంబర్‌కి కాల్ చేయాలి, మొబైల్ పోగొట్టుకుంటే ఎలా దాన్ని తిరిగి తీసుకోవచ్చు, ఎవరైనా ఇబ్బందుల్లో ఉన్నప్పుడు దిశ ఆప్ కి ఎలా కనెక్ట్ కావాలి, వన్ స్టాప్ సెంటర్ ద్వారా ఇబ్బందులకు గురైన వారు ఎలా ఉపశమనం పొందవచ్చు వంటి అనేక విషయాలను విద్యార్థులకు కూలంకషంగా వివరించారు. కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కడదాం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: రాయలసీమ సమ గ్రాభివృద్ధికి శాసనమం డలిలో గళాన్ని వినిపించ డానికి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ నగరూ రు రాఘవేంద్ర అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి అధ్యధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి చంద్ర ఓబుల్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా బుధవారం మండలంలోని సోమిరెడ్డిపల్లె, మల్లెపల్లె పంచాయతీ పరిధిలో పర్యటించి ఓటర్లలో చైతన్యం తీసుకురావడం జరిగిందన్నారు. బీజేపీ రాష్ట్ర అభివృ ద్ధికి సంబంధించిన ఒక నివేదికను ఓటర్లకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రకాంతం ఈశ్వరయ్య పాల్గొన్నారు.

సచివాలయాల తనిఖీ

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల పట్టణ పరిధి లోని పలు వార్డు సచివా లయ కేంద్రాలను బుధవారం మున్సిపల్ కమిషనరు నరసిం హారెడ్డి తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన హాజరు పట్టి తదతర అంశాలపై ఆరాతీశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి మరిన్ని సేవలందిం చాలన్నారు. సచివాలయ పరిధిలోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సిబ్బందికి సూచించారు.

ప్లాస్టిక్ రహిత పట్టణంగా పులివెందుల: కమిషనరు

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందు లను ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దడమే ధ్యేయమని మున్సి పల్ కమిషనరు పేర్కొన్నారు. పట్టణ పరిధిలో పలు దుకాణాలపై బుధవారం ఆయన మున్సిపల్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ప్రజలకు ఆరోగ్యకరమైన వంటకా లను అందిం చాలని ఆయన హెూటల్ యజమానులకు సూచిం చారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం నిషేదిత ప్లాస్టిక్ కవర్లను తగ్గించాలంటూ తాము చాలా కాలంగా ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. అంతేగాక వీటి వినియోగం ఎదురయ్యే అనర్థాలు, దుష్ప్రరిమాణాలు తదితర అంశాలపై అవగాహన కూడా కల్పించామన్నారు. కానీ మార్పురాలేదన్నారు. అందుకే తాము వరుసగా దాడులు చేపట్టామన్నారు. మంగళ వారం సుమా రు 1500కిలోల ప్లాస్టిక్ దంప్‌ను స్వాధీనం చేసుకు న్నామన్నారు. మున్ముందు కూడా మరికొంతకాలం పాటు నిషేదిత ప్లాస్టిక్ కవర్లపై దాడులు చేస్తామన్నారు. వ్యాపారులు కూడా ప్లాస్టిక్ కవర్ల క్రయ విక్రయాలకు స్వస్తి పలకాలని హెచ్చరించారు. తాము చేపట్టిన ఈ యుద్ధానికి ప్రజలు కూడా సహకరించాలని కోరారు.

ఘనంగా బెడెన్ పావెల్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: బ్రహ్మం గారి మఠం మండల కేంద్ర పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్న త పాఠశాల విద్యార్థులు కలిసి స్కౌట్స్ అండ్ గైడ్స్ అనే సంస్థను స్థాపించిన బెడెన్ పావెల్ జయంతి, థింకింగ్ గే సంధర్భంగా ర్యాలీ నిర్వహిం చారు. కందిమల్లాయిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కౌట్ మాస్టర్ ఖాదర్‌బాష ఆధ్వర్యంలో ఘణంగా ర్యాలీ నిర్వహించారు. స్థానిక బస్టాండ్ 5రోడ్ల కూడలి నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ ర్యాలీలో నూతనంగా ఏర్పాటుచేసిన గైడ్ కంపెనీ విద్యార్థులు 65మంది, స్కౌట్ కంపెనీ విద్యార్థులు 48మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బాలుర ఉన్నత పాఠ శాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యా యులు నరసింహారెడ్డి అధ్యక్షత వహించారు. తహసీల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి, ఎంపీడీవో వెంగ మునిరెడ్డి, ఏఎస్ఐ మూర్తి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా తహసీల్దార్ కిషోర్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్కౌట్స్ అండ్స్ గైడ్ క్రమశిక్షణకు మారుపేరని, ఈ స్కౌట్స్ అనేది ఉద్యోగ, ఉన్నత విద్యలో రిజర్వేషన్ సౌకర్యాలు అందిస్తూ విద్యార్థులకు మంచి పౌరులుగా తీర్చిదిద్దుతుందని అన్నారు. అనంతరం జనవరి లో రాజస్థాన్ రాష్ట్రంలో జరిగిన జాంబూరి కార్యక్రమంలో పాల్గొన్న వారికి ప్రశంసాపత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ కెప్టెన్ కరీష్మా, పాఠశాల ఉపాధ్యాయులు గాయత్రి, అంతోనీరాజ్, సూర్యనారాయణ, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

రామ్ గోపాల్ రెడ్డి విజయానికి విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం లోని నబికోట, కాగితాలపెంట, శివాలయం వీధి ఆయిల్ మిల్ వీధిలో ఇంటింటా ప్రచారం చేస్తూ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్ గోపాల్ రెడ్డికి మద్దతుగా బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు చెమ్మమియా పేట పొన్నూరు సుమిత్ర రెడ్డి, మాజీ సర్పంచ్ పొన్నోలు రాంప్రసాద్ రెడ్డి (బుజ్జి)లు విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికా రంలోకి వస్తే పూర్వ వైభవం పరిపాలన వస్తుందని ప్రతి ఓటర్కు వివరించారు. మీ మొదటి ప్రాధాన్యత ఓటు టిడిపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అయిన భూమిరెడ్డి రామ్‌గోపాల్ రెడ్డికి ఓటు వేసి అత్య ధిక మెజార్టీతో గెలిపించాలని పట్టబద్ధుల ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో రాజా, జన, ప్రసాద్ రెడ్డి, రామాదేవి పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రకు తరలిన టిడిపి శ్రేణులు



విశాలాంధ్ర - కమలాపురం : నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పుత్తా చైతన్య రెడ్డి, పుత్తా లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో కడప జిల్లా తెలుగు యువత అధ్యక్షులు పుత్తా ఎల్లారెడ్డి, కమలాపురం నియోజకవర్గ తెలుగు యువత, నాయకులు, టిడిపి శ్రేణులు కలిసి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు మద్దతు తెలపడానికి తెలుగు యువ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు కదిలివెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి, కమలాపురం నియోజకవర్గ ఆరు మండలాల తెలుగు యువత అధ్యక్షులు, కమలాపురం నియోజక వర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు, విద్యార్థి సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

బీ.మఠం ఎస్ఐకు రివార్డ్

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని మల్లెపల్లె పంచా యతీలో ఇటీవల వరుసగా దొంగతనాలు జరగడంతో ఎస్ఐ దొంగలను గుర్తించి, సొమ్మును రికవరి చేసినందుకు బ్రహ్మంగారి మఠం ఎస్ఐ విద్యాసాగర్‌ను జిల్లా ఎస్పీ అన్బురాజన్ అభినందించి రివార్డును అందచేశారు. జిల్లాలో తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు కరుడుగట్టిన అంతర్ రాష్ట్ర దొంగలను అరెస్ట్ చేయడంలో పోలీసులు కీలకపాత్ర పోషించారని అన్నారు. వీరి వద్ద నుంచి రూ.4లక్షలు విలువైన బంగారునగలు, రూ.20వేల నగదు స్వాధీనం చేసుకున్నామని, వీరిపై ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో 73కేసులలో నిందితులు అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వంశీధర్ గౌడ్, రూరల్ సీఐ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బి.మఠం ఎస్ఐకు రివార్డును అందచేశారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా



ముఖ గుర్తింపు ఆధారిత హాజరు నూరుశాతం అమలవ్వాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ గుర్తింపు ఆధారిత హాజరు నూరు శాతం అమలయ్యేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గిరిష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం తాడేపల్లి నుండి కార్యదర్శి ముత్యాలరాజు సిఎఫ్ ఎం ఎస్ అధికారి సునీల్ రెడ్డితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ గుర్తింపు ఆధారిత హాజరు అమలుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ గిరిష పిఎస్, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, డిఆర్ ఓ సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఉద్యోగికి ముఖ గుర్తింపు ఆధారిత హాజరు తప్పనిసరి చేసిందని ఉద్యోగులందరూ ఎపిఎఫ్ఆర్ఎస్ ఆర్ ఎస్ యాప్ డౌన్లోడ్ చేసుకోని వారు ఉంటే వెంటనే యాప్ డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. ప్రతి ఉద్యోగి ఉదయం సాయంత్రం తప్పకుండా ముఖ గుర్తింపు ఆధారిత హాజరు వేయాలన్నారు. క్యాంపు వెళ్ళిన అధికారులు, ఆన్ డ్యూటీ లో ఇతర ప్రాంతంలో ఉన్న అధికారులు యాప్ లో ఉన్న నిబంధనల మేరకు హాజరు వేయాలన్నారు. ఇందులో ఎటువంటి సాంకేతిక సమస్యలు, సందేహాలు ఉన్నా వెంటనే ఎన్.ఐ.సి. వారిని సంప్రదించి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా సిబ్బంది ముఖ గుర్తింపు ఆధారిత హాజరును సంబంధిత డిడిఓలు పర్యవేక్షించాలన్నారు. యాప్ ను డౌన్లోడ్ చేసుకొని తప్పకుండా ముఖ ఆధారిత హాజరు వేయాలన్నారు. ఇంకా ఎవరైనా ఎఫ్

సారాయి ఊట ధ్వంసం

విశాలాంధ్ర-పీలేరు: రాబడి సమాచారం మేరకు కె.వి. పల్లి మండలము, జిల్లెలమంద తాండా గ్రామము నకు చుట్టు ప్రక్కల గల అడవి ప్రాంతం లో దాడులు చేయగా సుమారు 600 లీటర్ల బెల్లం ఊట ఉండగా ధ్వంసం చేసి కేసు నమోదు చేయడం అయినదని పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ.వై.గురుప్రసాద్ తెలిపారు. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుల్ రాఘవయ్య, కానిస్టేబుల్ లు లోకేష్, సుధాకర్, సురేష్ లు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఎన్‌సీసీ విద్యార్థులు

విశాలాంధ్ర-చిట్వేలి : జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి ఆదేశాల మేరకు చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బుధవారం ఎన్సిసి విద్యార్థులు శ్రమదానం చేసి పిచ్చి మొక్కలను తొలగించి, మునగ మొక్కలను ఎన్సిసి విద్యార్థులచే నాటడం జరిగింది. మునగ మొక్కలను పెంచడం ద్వారా మునగా కు మునగ కాయలను మధ్యాహ్నం భోజనంలో విద్యార్థు లకు వడ్డించినట్లయితే మంచి పోషకాలు విటమిన్లు విద్యార్థులకు లభించడం ద్వారా కంటి చూపు మెరుగవు తుందని ఆరోగ్యవంతులుగా తయారవుతారని మన జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి సార్ సూచనల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రావు, ఎన్సిసి అధికారి పసుపుల రాజశేఖర్, ఫిజికల్ డైరెక్టర్ డేవిడ్ ప్రసాద్, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు దుర్గరాజు, ఆఫీస్ సబార్డినేట్ కిరణ్ కుమార్ రాజు, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు

విశాలాంధ్ర -రామసముద్రం: రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు కుమార్తెకు గాయాలైన సంఘటన బుధవారం మండలంలో జరిగింది రామసముద్రం ఎస్సై రవీంద్రబాబు కథనం మేరకు వివరాలు మండలంలోని చెంబకూరు పంచాయతీ దీని మీద హరిజనవాడు చెందిన మధు తన భార్య లలిత కుమార్తె సుహర్ష లతో కలిసి ఏపీ 39 ఎన్ ఎఫ్ 65 36 ద్విచక్ర వాహనంలో మంగళవారం సాయంత్రం మూగవాడిలోని హుండీశ్వర స్వామి దర్శనం కోసం వెళ్లారు తిరిగి స్వగ్రామానికి రాత్రి 7 గంటలకు వెళుతుండగా ది న్ని పల్లె వద్ద పుంగనూరు నుండి వస్తున్న ఇన్నోవా కారు అతివేగంగా ఢీకొంది గమనించిన గ్రామస్తులు 108 సమాచారం అందించి చికిత్స నిమిత్తం బాధితులను పుంగనూరు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు ఎవరికీ ఎలాంటి ప్రాణాపాయం లేదని తెలిపారు ఈ మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోను రాణించాలి : ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: క్రీడలకు వైసిపి ప్రభుత్వం ప్రత్యేక ప్రాముఖ్యతను కల్పించిందని అన్నమయ్య జిల్లా వైఎస్సార్ సిపి అధ్యక్షులు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డిఅన్నారు. రాయచోటి పట్టణంలోని ఈద్గా ప్రాంగణంలో బుధవారం అబుసిద్దిక్ ట్రావెల్స్ స్పాన్సర్షిప్ తో, వైకాపా మైనార్టీ నాయకులు బేపారి మహమ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ క్రీడా పోటీలను స్థానిక మున్సిపల్ చైర్మన్ షేక్ ఫయాజ్ భాషా, వైస్ చైర్మన్ ఫయాజు రెహ్మాన్, మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, మండల బిసి నాయకులు పల్లపు రమేష్ లతో పాటు బేపారి మహమ్మద్ ఖాన్ తో కలిసి శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు. వీరికి స్థానిక వైకాపా నాయకులు,యువత ఘన స్వాగతం పలికారు.అనంతరం క్రీడా మైదానంలో క్రీడా కారులతో ముచ్చటించారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా బంతిని వేయగా ఎమ్మెల్యే బ్యాటింగ్ చేసి క్రీడాకారులును ఉత్సాహ పరిచారు.ఎమ్మెల్యే టాస్ వేసి క్రీడా కారులకు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ యువతలలో క్రీడా నైపుణ్యం నింపేందుకు అబుసిద్దిక్ ట్రావెల్స్ వారి సహకారంతో, బేపారి మహమ్మద్ ఖాన్ క్రికెట్ పోటీల ను నిర్వహించడం చాలా అభినందనీయం అని అన్నారు.క్రీడలలో ఓటమి గెలుపులు సహజమేనని, ప్రతి క్రీడా కారునిలో క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలన్నారు. విజేతలకు మొదట బహుమతిగా రూ 50 వేలు,రెండవ బహుమతిగా రూ 30 వేలు అందచేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఫయాజ్ అహమ్మద్, సాదక్ అలీ, షబ్బీర్,సుగవాసి శ్యామ్,జిల్లా వక్ఫ్ బోర్డ్ సభ్యులు జాకీర్, నవరంగ్ నిస్సార్, కొలిమి ఛాన్ బాష , ఫయాజ్, రౌనక్,జిన్నా షరీఫ్, కో ఆప్షన్ సభ్యులు ఖాదరవల్లి,మాజీ కో ఆప్షన్ సభ్యులు జాఫర్, ఎక్స్ జెడ్పిటిసి హసన్ భాష,ఆర్సీ శంకర్, మూస, కామ్రేడ్ షకీల్, కొత్తపల్లి ఇంతియాజ్ , విక్కి ,అజ్మత్ ,ఫైరోజ్ ఖాన్, బేపారి జబివుల్లా ఖాన్,అసద్ ఖాన్,ఖైజర్,రఫీ తదితరులు పాల్గొన్నారు..

రంజాన్ మాసంలోపు పనులు పూర్తి కావాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పవిత్ర మైన రంజాన్ పండుగకు ముస్లిం మైనార్టీలు నిర్వహించే ప్రార్థనలకు వజు ఖానా నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి అందు బాటులోకి తేవాలని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం లోని ముస్లిం మైనార్టీలు ప్రార్థనలు నిర్వహించే ఈద్గా ప్రాంగణంలోని ఎంపి మిథున్ రెడ్డి నిధులతో ఈద్గా వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ పరు వేక్షణలో జరుగుతున్న వజు ఖానా నిర్మాణం పనులను బుధవారం ఎమ్మెల్యే పరిశీలించారు. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఈద్గా ప్రాంగణంలో వాకింగ్ టాక్,పచ్చదనాన్ని పెంపొంచెందుకు కృషి చేస్తానన్నారు. వారి వెంట మున్సిపల్ చైర్మన్ షేక్ ఫయాజ్ బాషా,వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహ్మాన్ , మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

కంచెర్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వండి : టీడీపీ

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు తెలుగుదేశం పార్టీ బలపరిచిన తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీఅభ్యర్థి కంచెర్ల శ్రీకాంత్ ను మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యా వంతు లు, యువత, నిరు ద్యోగులు మంచి నిర్ణయం తీసుకోవాలని కోరారు.రాష్ట్రంలో వైసిపి పాలన అన్ని విధాలా విఫల మైందని పలు రంగాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారన్నారు.అందుకే తెలుగుదేశం పార్టీకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక సభలకు సమావేశాలకు ఆంక్షలు విధిస్తున్నారని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో భవిష్యత్తు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీదేనని అన్నారు.

వైసీపీ పాలనలో పెరుగుతున్న ఆగడాలు: టీడీపీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వ అరాచక, విధ్వంసకర పాలనలో ఆగడాలు. రోజు రోజుకూ పెరిగిపోతున్నాయని సీఎం జగన్ నియంత పోకడలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా మారాయని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా తీవ్రంగా దుయ్యబట్టారు. బుధవారం స్థానిక టీడీపీ కార్యాల యంలో ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక పాలనను ప్రశ్నిస్తే ప్రజలు, ప్రతిపక్షాలపై దాడులు, కేసులు, హింసాత్మక ఘటనలు, పోలీస్ టార్చర్ అన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని, ఇందుకు గన్నవరం విధ్వంసం ఒక తాజా ఉదాహరణ అన్నారు. ఘటనలో 40 మందికి పైగా టీడీపీ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వారిలో కొందరిని పోలీస్ కస్టడీలో దారునంగా హింసించారన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పర్యటనలకు అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన కనిపిస్తోందన్నారు. ఈ కార్యక్రమం లో చిన్నమండెం మండల అధ్యక్షుడు. నరసింహా రెడ్డి, హరి, అమరనాథ రెడ్డి పాల్గొన్నారు.

బావిలో దూకి యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-మదనపల్లి: బావిలో దూకి యువకుడు ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన బుధవారం మదనపల్లి మండలంలో జరిగింది. ఇందుకు సంబంధించి మదనపల్లి రూరల్ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లి మండలం చీకలబైలు పంచాయతీ జమ్మికుంటపల్లి కు చెందిన తిప్పన్న కుమారుడు హరీష్25 గత 20 ఏళ్లుగా మతిస్థిమితం కోల్పోయి బాధపడుతున్నాడు. ఈ క్రమంలో బుధవారం ఉదయం ఊరికి సమీపంలోని వ్యవసాయ బావి వద్దకు వెళ్లిన హరీష్ ప్రమాద వశాత్తు బావిలో పడ్డాడు. స్థానికులు గమనించి బావిలోకి దిగి హరీష్ ను బయటికి తీసే లోపే కన్నుమూశాడు. కుటుంబ సభ్యులు సమాచారం అందుకుని స్థానికుల సాయంతో మృత దేహాన్ని వెలికి తీసి ఇంటికి తీసుకువచ్చారు. హరీష్ బావిలో పడి చనిపోయిన విషయం తెలుసుకున్న మదనపల్లి రూరల్ పోలీసులు, చీకల బయలు జమ్మికుంటపల్లికి చేరుకుని, ఘటనకు గల కారణాలపై ఆరా తీశారు. అనంతరం పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లి జిల్లా ఆస్పత్రిలోని మార్చరికి తరలించారు. కతనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

విద్యార్థినిలకు నగదు ప్రోత్సాహకాలు

విశాలాంధ్ర-పీలేరు: వేమన పద్య పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కు తెలుగు ఉపాధ్యాయురాలు కె. మంగమ్మ నగదు ప్రోత్స కాలను అందించారు. గతవా రం రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వేమన జయంతిని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన వేమన పద్య పోటీలలో కలికిరి చదివే వాడ్ల పల్లి హై స్కూల్ విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఫైనల్ కు వెళ్లి పాఠశాలకు మంచి గుర్తింపు తెచ్చినందుకు వారి ఇరువురికి తెలుగు ఉపాధ్యా యురాలు 516 రూపాయలు నగదు బహుమతులు ఇచ్చి ప్రోత్సహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఎల్లప్పుడూ పోటీ తత్వం ఉండాలని, అప్పుడప్పుడు ఇలాంటి పోటీ కార్యక్రమాల్లో పాల్గొంటే మానసికంగా ఉల్లాసంగా ఉండటమే కాక, వారికి, పాఠశాలకు మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు. వీరిద్దరిని ఆదర్శంగా తీసుకొని మిగిలిన విద్యార్థిని విద్యార్థులు కూడా చదువుల లోనే కాక ఆటలు పోటీల్లో కూడా రానించాలని సూచించారు.

ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ఘన నివాళులు

విశాలాంధ్ర-పీలేరు: ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 125 వర్థంతి సందర్భంగా రెడ్డి జే ఏ సి ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. స్థానిక ధరణి హెూటల్ ఆవరణంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్థంతిని పురస్కరించుకొని రెడ్డి జేఏసీ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం తిరుగుబాటు చేసిన మొట్టమొదటి వీరుడు గా, తెల్ల దొరల వెన్నులో వనుకు పుట్టించిన దీరుదుగా, బ్రిటిష్ వారిపై మీసం మేలేసి రేనాటి పౌరుషం చూపించిన నరసింహారెడ్డి చరిత్ర పుటల్లో నిలిచిపోయాడని కొనియాడారు. రెడ్డి జేఏసీ సభ్యులు ధరణి సత్యరెడ్డి, క్రాస్ రోడ్డు మధు రెడ్డి, సహదేవ రెడ్డి, వేంపల్లి అబ్దుల్ ఖాదర్, ముస్లిం మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనీఫ్, రెడ్డి జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

సచివాలయ మహిళా పోలీస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నందిని

విశాలాంధ్ర- మదనపల్లి : సచివాలయ మహిళా పోలీస్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైసింగ్ సెక్రటరీగా మదనపల్లికి చెందిన జంగాల నందిని ఎంపికయ్యారు. ఈ మేరకు నందిని ఎంపికపై వారు బుధవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లా మదనపల్లి మున్సిపాలిటీ, వెంకటేశ్వర స్వామి గుడి వీధిలో వుండే వార్డు సచివాలయంలో పని చేస్తున్న మహిళా పోలీస్ జంగాల నందిని మంగళవారం, రాష్ట్ర అడ్హక్ కమిటీ అధ్యక్షురాలు ఎస్ మహాలక్ష్మి (తిరుపతి) మరియు ప్రధాన కార్యదర్శి డి మధులత (గుంటూరు) లు తనని విజయవాడలో ఎంపిక చేసారని పేర్కొన్నారు. సచివాలయం మహిళా పోలీసుల సమస్యల పరిష్కార%శీ%, సంక్షేమమె ధ్యేయంగా ఏపీ మహిళా పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ను స్థాపించా రన్నారు.. సచివాలయ మహిళా పోలీస్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తమనారు. అన్నమయ్య జిల్లా నుంచి నందిని ఆర్గనైసింగ్ సెక్రటరీగ ఎంపిక అవడంతో జిల్లాలోని మహిళా పోలీసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన కోసమే గృహ సారధులు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పీలేరు: స్థానిక ఆర్ఎన్ఆర్ కళ్యాణ మండపం నందు సచివాలయ కన్వీనర్లు మరియు గృహ సారధుల కు అవగాహన కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలలో ప్రభుత్వం ప్రజలకు చేపట్టినటువంటి పథకాలపై అవగాహన కల్పించి ఏ ఒక్క కుటుంబంలో కూడా లబ్ది పొందని కుటుంబం ఉంటే ఆ పథకం ఆ కుటుంబానికి ఎందుకు వర్తించలేదు వివరించి సమస్య పరిష్కారాల కోసం గృహ సారధులు మరియు సచివాలయ కన్వీనర్లు సమన్వయంతో పార్టీ పటిష్ఠతకు మరియు రాబోవు ఎన్నికల్లో గెలుపు తథ్యం అనే నినాదంతో ముందుకు పోవాలనే సదుద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టినటువంటి కార్యక్రమాలను ప్రజల్లో తీసుకుపోయి పథకాలపై పూర్తి అవగాహన కల్పించడం కోసమే ఈ యొక్క పదవులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ నల్లారి తిమ్మారెడి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఇక్బాల్ అహ్మద్ , ఏపీఎండిసి డైరెక్టర్ హరీష్ రెడ్డి, ఎంపీపీ వేంపల్లి నూర్జహాన్ జడ్పిటిసి కాకర్ల పద్మజాలోకవర్ధన్ ఎస్సీ సెల్ కార్యదర్శి వి హరి, ఆగాముద్దీన్, మైనార్టీ సీనియర్ నాయకుడు జుబేర్ అహ్మద్, సతీష్ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ రెడ్డప్ప మైనార్టీ యువ నాయకులు వేంపల్లి ఫయాజ్ వేంపల్లి, బావాజీ, సర్పంచులు ఎంపీటీసీలు,పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట వార్డు కౌన్సిలర్ రాజేష్ సింధూరి, మురళి ఆచారి ఆహ్వానం మేరకు రాజంపేట పాత బస్టాండ్ శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయం ప్రత్యేక పూజలు పాల్గొన్న రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం విశ్వబ్రాహ్మిన్ సంఘ నాయకులు ఎమ్మెల్యేకి పూలమాల, శాలువా కప్పి సన్మానించడం జరిగినది. విశ్వ బ్రాహ్మిన్ సంఘ నాయకులు పలు అంశాల పైన ఎమ్మెల్యేతో చర్చించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట వార్డు కౌన్సిలర్ పసుపులేటి సుధాకర్ రాజంపేట గవర్నమెంట్ హాస్పిటల్ డైరెక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి రాజంపేట గవర్నమెంట్ హాస్పిటల్ డైరెక్టర్ వడ్డే శీను, పాలగిరి మల్లికార్జున్ రెడ్డి, మందరం గంగిరెడ్డి, కొలిమి వీధి శ్రీను, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజులను గెలిపించండి : సీపీఐ

విశాలాంధ్ర-చిట్వేలి : అన్నమయ్య జిల్లా చిట్వేల్ మండలం గవర్నమెంట్ హాస్పిటల్ నందు పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోస్టర్లు విడుదల చేయడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఐ చిట్వేల్ మండల కార్యదర్శి తిప్పన ప్రసాద్ మాట్లాడుతూ మార్చి 13న జరగబోయే రాయలసీమ పశ్చిమ ఉపాధ్యాయ మరియు పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటును కత్తి నరసింహారెడ్డికి పోతుల నాగరాజులకు వేయాలని వారన్నారు. మేధావులును, ప్రజా సమస్య లపై అవగాహన ఉన్న వారిని శాసన మండలికి పంపించడం ద్వారా న్యాయం జరుగుతుందని తెలిపారు. మార్చి 2 తేదీన సిపిఐ పోరు బాట. జగనన్న ఇంటి నిర్మాణానికి ఇస్తున్న 1,80,000 సరిపోదని ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సిమెంటు. కమ్మి. ఫ్రీగా ఇవ్వాలని మార్చి రెండో తేదీన విజయవాడలో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని వారు పిలుపునియ్యడం జరిగినది. ఈ కార్యక్రమంలో పెంచలయ్య, నరేష్,నరసయ్య, వెంకటేశు, మల్లయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఎపిజిబి పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ద్వారా లభించే పథకాలను ఖాతా దారులు సద్విని యోగం చేసుకుని అభివృద్ధి చెందా లని మేనేజర్ శాంతారాజ్ పేర్కొన్నారు.నాబార్డు వారి సౌజన్యం తో ఎపిజిబి (పిఎంఆర్ కాంప్లెక్స్ పాత బస్టాండ్)వారి అధ్వర్యంలో బుధవారం సి.కమ్మపల్లి గ్రామంలో జరిగిన ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, స్వయం సహాయక మహిళా సంఘాలు , వ్యాపారస్తులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి బ్యాంకు అభివృద్ధి కి సహకరించాలని కోరారు. బ్యాంకులో ఖాతాదారులు నమ్మకం పెంచుకోవాలన్నారు.ఖాతాలు నిలిపివేయకుం డా వాడుకలో ఉన్న ఖాతాలకు మాత్రమే స్కీం లు వర్తిస్తాయన్నారు.ఫీల్డ్ ఆఫీసర్ సతీష్ మాట్లాడుతూ 20 రూపాయలతో, 436 రూపాయలతో పిఎం సురక్ష భీమా యోజన,జీవన్ జ్యోతి భీమా యోజన పథకాలు పేదలకు అందుబాటులో ఉన్నాయన్నారు.సహజ మరణానికి 2 లక్షల రూపాయలు భీమా లభిస్తుందన్నారు. బ్యాంకు ఖాతాతో పాటు వ్యక్తిగత సమాచారాన్ని ఏవ్వరితో షేర్ చేయవద్దన్నారు. షేర్ చెస్తే అన్ని విధాల నష్టపోతారన్నారు.ఎటిఎం కార్డులు ఎవ్వరికీ ఇవ్వద్దన్నారు.సైబర్ మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానికులలో చైతన్యం తీసుకువచ్చారు.బ్యాంకు స్కీం ల గురించి ఎంవి రూరల్ ఫోక్ ఆర్గనైజేషన్ కళాజాతా బృందం చిరంజీవి (మెజీషియన్), వెంకటేష్ (డప్పు) వారు ఖాతా దారులలో చైతన్యం తీసుకువచ్చారు. బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

రసవత్తరంగా బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర-నందలూరు :: మహాశివరాత్రి సందర్భం గా మండలంలోని టంగుటూరు గ్రామమునందు శ్రీశ్రీశ్రీ కామాక్షంబ సమేత కైలాసనాదేశ్వర స్వామి ఆలయం నమదు నిర్వహించిన వృషభ బండలాగుడు పోటీల ను అవధానం కుమారస్వామి శర్మ బుధ వారం జండా ఊపి ప్రారంభించడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో మొదటి బహుమతి నందలూరు మండలానికి చెందిన హాబి బుల్లాకు చెందిన ఎద్దులు, రెండవ బహుమతి కోనేటి సందీప్ కుమార్ రెడ్డి ఎద్దులు గెలుపొందడం జరిగింది. మొదటి బహుమతి మంచా మురహరి, రెండవ బహు మతి చుక్కా వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోహన్ రాజు, చుక్కా వెంకటేశ్వర య్య, గుజ్జల ఈశ్వరయ్య, మదనమోహన పురం సర్పంచ్ చుక్కా యానాది, మంచా ఫణీంద్ర, మీనిగ నాగభూష ణం, మునగ హరి, మద్దెల రాజా, మంగళపురి ఈశ్వరయ్య, రామన్నగారి శివ పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన గంగమ్మ జాతర

కుర్నూతల గ్రామానికి తరలిన అమ్మవారు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లి జాతర రెండు రోజులు పాటు అత్యంత వైభవంగా జరిగింది . ఈ జాతరకు రాయలసీమ నుంచే కాకుండా బెంగళూరు చెన్నై ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు లక్షల సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు .రెండు రోజులపాటు ప్రత్యేక క్యూ లైన్లు భక్తులతో కిక్కిరిశాయి .జాతర ప్రాంగణమంతా శాంభవి శక్తి స్వరూపిణి అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు .గంగమ్మ జాతరలోని బెల్లం చెరుకులు ఇనప సామానులు బాగా వ్యాపారాలు జరిగాయి .రాత్రి వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి .జబర్దస్త్ టీం రేలా రేలారే గోపాల టీం లక్ష్మి దాన్స్ ప్రోగ్రాం రాత్రి 9 గంటల నుంచి ఉద యం 4 గంటల వరకు వినోదాలు జరిగాయి. దాదాపు జాతరకు రెండు లక్షల మంది పైగా భక్తులు చేరుకున్నారు. మరుసటి రోజు వైలు తిరణాల వైభవంగా జరిగింది సాయంత్రం అమ్మవారు పుట్టినిల్లు చాగలగొట్టపల్లి కు చేరుకోగానే జాతర ముగిసింది. గంగమ్మ తల్లిని రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి ఆర్ రమేష్ కుమార్ రెడ్డి లక్కిరెడ్డిపల్లి మాజీ శాసనసభ్యుడు గడుకోట ద్వారకనాథరెడ్డిలు బుధవారం అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. రమేష్ కుమార్ రెడ్డికి , ద్వారకనాథ్ రెడ్డికి స్వాగతం పలికి అమ్మవారి సన్నిధిలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

గంగమ్మ జాతర హుండీ ఆదాయం 16,81,714 రూపాయల

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : ఈనెల 21 22 తేదీల్లో జరిగిన గంగమ్మ జాతర హుండీ ఆదాయం 16, 81 ,7 1 4 రూపాయలు వచ్చినట్లు ఈవో రవీంద్ర రాజు ,చైర్మన్ నరసింహ రెడ్డి తెలిపారు .ఈ సందర్భంగా జాతర సంబంధిత 10 రూపాయల టికెట్లు కు సంబంధించిన 1,39,240,రూ, 100 టికెట్లకు సంబంధించి 3,67,100 రూపాయలు వచ్చింది మొత్తం టికెట్లకు సంబంధించిన 5,6,340, వచ్చింది జాతరకు సంబంధించిన హుండీ ఆదాయం 11,75,374, రూపాయలు వచ్చింది మొత్తం 16,81,714, రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ గత ఏడాది కన్నా ఈ ఏడాది లక్ష రూపాయలు పైగా ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ మరియు సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ,భక్తులు పాల్గొన్నారు.